W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

22-6-2025




రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం, రైతు రుణ మాఫీ , రైతు బీమా, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సాధికా రత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో రూ. 3. కోట్ల ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.



# ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు మహిళలు దుర్మరణం
- ఇల్లెందు-ఖమ్మం ప్రధాన రహదారిపై బస్సు-ఆటో ఢీ
- పలువురికి తీవ్ర గాయాలు




06

# అభివృద్ధి... సంక్షేమమే లక్ష్యం

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

బయ్యారం, మహా

05

పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి... సంక్షేమమే ఇందిరమ్మ ప్రభు త్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు.

# అశ్వాపురం తహసీల్దార్ రాజారావుకు బదిలీ

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాలతో తహసీల్దార్ బదిలీలు చోటుచేసుకున్నాయి. అశ్వాపురం తహసీల్దార్ కే. రాజా రావును బదిలీ చేశారు. ఆయన తదుపరి పోస్టింగ్ కోసం కలెక్టర్ ను కలవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



07

# పేదవర్గాలకు ఎర్ర జెండానే భరోసా

## స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు సత్తా చాటుదాం

- దేశాన్ని దోచుకుంటున్న మోడీ అమిషా
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
- ఉత్సాహంగా జూలూరుపాడు మండల సిపిఐ 13 వ మహాసభ



**జూలూరుపాడు, జూన్ 21 (మహా):** ప్రశ్నించే కమ్యూనిస్టుల పై నరేంద్ర మోదీ, అమిత్ షా కక్ష కట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని దేశ సంపదను మోడీ అమిత్ షా దోచుకుంటున్నారని లిసీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు విమర్శించారు. శనివారం సీపీఐ 13 వ మండల మహాసభ పొన్నెకంటీ వెంకటేశ్వర్లు , యాస రోశయ్య గుండె పిన్ని మధు అధ్యక్షతన మహాసభ జరిగింది మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు తూముకోటయ్య ఆవిష్కరించారు మండల 13వ మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకునిమరి ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని కోరారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా మాట్లాడుతూ, దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మహాసభలో సిపిఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర బాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు చంద్రుగొండ మండల కార్యదర్శి బోర కేశవులు సిపిఐ కొత్తగూడెం నియోజకవర్గం నాయకులు నేరెళ్ల రమేష్ సిపిఐ నాయకులు ఎస్కే నాగుల్ మీరా ఎల్లంకి మధు ఎస్కే చాంద్ పాషా సిరిపూరపువెంకటేశ్వర్లు బెజవాడ సీతయ్య ముత్తయ్య ఉదారి నాగయ్య పొన్నగంటి వెంకటేశ్వర్లు కొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెటీసిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**టేకులపల్లి - మహా :** కోయగూడెం ఉపరితల గనిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గని మేనేజర్ శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శరీరాన్ని బుద్ధితో బుద్ధిని మనసుతో మనసును ఆత్మతో ఆత్మను పరమాత్మతో ఐక్యం చేయడమే యోగ పరమార్థం అని ఆధ్యాత్మిక శక్తి ఆలంబనగా శరీరక మానసిక ఆరోగ్యాల కోసం సాగించే సాధన క్రమం యోగ ఇంద్రియాలన్నీ వశపరచుకొని చిత్తాన్ని భగవత్ చైతన్యంతో అనుసంధానం చేయడం ద్వారా ఏకాగ్రత సాధించి పరతత్వ సానిద్యాన్ని పొంది తను అంతరంగంలోనే సాధకుడు సమస్త విశ్వాసాన్ని దర్శిస్తాడని ఆశ ధర్మం చెబుతుందని యోగ



సాధనలో శ్రీయ సామర్థ్యం పెరుగుతుందని శరీర ఆకృతుని మెరుగుపరుస్తుందని బరువు తగ్గడానికి గుండె బలోపేతం కావడానికి ఆత్మవిశ్వాసం పెరగడానికి దోహదపడుతుందని రోజుకు కనీసం 30 నిమిషాల పాటు యోగ చేస్తే చాలావరకు జబ్బుల నుంచి దూరంగా ఉండవచ్చు అని పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఇ. సి.హెచ్ శివ శంకర్, సేఫ్టీ ఆఫీసర్ యు.బ్రహ్మం, ఇ. రవి కుమార్ జి.నాగేశ్వర్ రావు, యల్.అశోక్, కే. నరసింహ రావు గుర్తింపు సంఘం నుంచి బి.బాలాజీ, ప్రాతినిధ్య సంఘం కే.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## మార్చరీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట, జూన్ 21, మహా:** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పెరాయిగూడెం గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో నూతనంగా నిర్మించిన మార్చరీ భవనాన్ని శనివారం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు. అనంతరం అదే ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిపై ఇంజినీరింగ్ శాఖ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు, మండల మాజీ అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, మండల నాయకులు జూపల్లి రమేష్, మొగళ్లపు చెన్నకేశవరావు, నార్లపాటి రాములు, జేష్ఠ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘ ప్రముఖులు

**తల్లాడ, జూన్, 21( మహా):** ఖమ్మం జిల్లా కలెక్టర్గా ఇటీవలే బాధితులు చేపట్టిన దురుశెట్టి అనుదీప్ ను శనివారం తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ చారి సమక్షంలో పలువురు



విశ్వబ్రాహ్మణ సంఘం ప్రముఖులు కలెక్టర్ ఛాంబర్ లో కలిసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ ను కలిసి వారు పుష్పగుచ్ఛం అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.నూతన కలెక్టర్ అనుదీప్ ను కలిసి అభినందించిన వారిలో మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రాహ్మం,తాటికొండ కృష్ణ, గంటల వెంకటాచారి, ఇందోజు రవి, కొక్కొండ సత్యం,మల్లెల వెంకటాచారి, రుద్రాక్ష రామకృష్ణ చారి, సత్తెనపల్లి లక్ష్మణాచారి, వీరభద్రాచారి, తాటికొండ వెంకటేశ్వర్లు,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

**బోనకల్ మహా:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బోనకల్లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ అనుముల. మోహన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యోగ ట్రైనర్ ఆత్మకూరి నాగేశ్వరావు యోగా వల్ల కలిగే ప్రయోజనాలు విద్యార్థులకు ఏ విధంగా జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చు, యువకులు తమ శక్తిసామర్థ్యాలను ఎలా పెంచుకోవాలో, యూత్ అంతా యోగ, మెడిటేషన్ చేయాలని తెలియజేశారు. తదనంతరం యోగాసనాలు విద్యార్థులతో వేయించడం జరిగింది. మరియు సిబ్బంది నిత్య జీవితంలో యోగా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించినారు. తదనంతరం అధ్యాపకులు ట్రైనర్ నాగేశ్వర్ రావు గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ఉన్నం. రామకృష్ణ అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం , పద్మావతి, రమేష్ ,రాజేంద్ర , తిరుపతిరావు, ప్రేమ్ కుమార్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో శ్రీ ఆత్మకూరి నాగేశ్వరరావు యోగా ట్రైనర్ పాల్గొని యోగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులతో యోగా ఆసనాలు ప్రాక్టీస్ చేయించినారు.

FOLLOW: @ANNTELUGU
22-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మోదుగు బాలకృష్ణ నియామకం



**తల్లాడ, జూలై, 21, ( మహా ):** తల్లాడ మండలం, రెడ్డిగూడెం గ్రామ కాపరస్తుడు, అయినా మోదుగు బాలకృష్ణకు, ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ. విద్యార్థి సంఘం ఆర్. కృష్ణయ్య యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా మోదుగు బాలకృష్ణ నియామకం అయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య, యాదవ్ యాదవ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నోకాలమ్మ నుండి ఆయన నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఇప్పటివరకు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన బాలకృష్ణ అంకితభావం, సమర్థతను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని తెలిపారు. మరోసారి నా సేవలను గుర్తించి పదవి అందించిన ఆర్ కృష్ణయ్య, నోకాలమ్మ, ఇతర పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి, జూన్ 21 మహా:** సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా అవసరమని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో యోగా డే ను శనివారం నిర్వహించారు. విద్యార్థులు యోగా ఆసనాలు చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... యోగా అనేది ఖర్చు లేని మందు అని అన్నారు. ఇది మానసిక వికాసానికి దోహదపడుతుందని అన్నారు. శరీరం, మనస్సు మధ్య సమతుల్య సాధన కు యోగా అద్భుతంగా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. పలు చోట్ల జరిగిన యోగా కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చింతకాని,జూన్21 (మహా)** విద్యార్థుల మనోవికాసానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో యోగ విశిష్టతను తెలుపుతూ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే యోగ చేయించారు. యోగా జ్ఞాన సంపద విద్యార్థులకు, యువతకు ఎంతో అవసరమని తెలిపారు. యోగా విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. యోగా వల్ల శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. యోగా చేయటం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు జొన్నలగడ్డ శ్రీనివాస్, అమరబోయిన సురేష్, పార్వతి, నాగదుర్గ, త్రివేణి, శైలజ, చందన, సుజాత, ప్రశాంతి పాల్గొన్నారు.

## కారేపల్లి లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**కారేపల్లి, మహా :** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను నిర్వహించారు. ప్రభుత్వ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. విశ్రాంత ఎంఈఓ సత్యనారాయణ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకు యోగా యొక్క విశిష్టత, ఏ విధంగా యోగాన్ని అభ్యసించాలో సవివరంగా వివరించారు. యోగా లు చేయించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి, హెచ్ఎం శ్యామ్ ట్రైనీ ఎస్ఐ కిరణ్, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మరో వినూత్న పవర్ ప్లాంట్ నిర్మాణానికి

# సింగరేణి శ్రీకారం

### 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి తొలి అడుగు

### డిపిఆర్ తయారీకి వ్యాప్కోస్‌కి పని అప్పగింత.. సింగరేణి సీఎండీ ఎన్ బలరాం



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 21 (మహా):** వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇప్పటికే థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు రంగంలోకి దిగింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం మేరకు రామగుండం-1 ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తిచేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్టు రిపోర్ట్ రూపొందించడానికి వ్యాప్కోస్ లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఆఫ్ అవార్డును అందజేసినట్లు సీఎండీ ఎన్. బలరాం తెలియజేశారు. ఈ తరహా ప్రాజెక్టు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని సింగరేణి సంస్థ దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టడమే కాక విజయవంతంగా నిర్వహిస్తుందన్న నమ్మకం తమకుందన్నారు. ప్లాంటును ఏర్పాటు చేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ను, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధనశాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు స్వయంగా సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ అప్పగించిన బాధ్యతల ప్రకారం వ్యాప్ కో స్ లిమిటెడ్ సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ఆధారంగా 500 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మించడానికి సంబంధించిన పూర్తి అధ్యయనం జరుపు తుంది., జియోలాజికల్, జియోటెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతో పాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య అంశాలు మెకానికల్ ,ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు, రక్షణ చర్యలు వంటి విషయాలపై సమగ్ర అధ్యయనాన్ని జరిపి డిపిఆర్ ను రూపొందించాల్సి ఉంటుంది. ప్లాంట్ నిర్మాణానికి పట్టే సమయం, నిర్మాణపు ఖర్చు, ప్లాంట్ పూర్తయిన తర్వాత ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్తు అమ్మకాలకు గల అవకాశాలు తదితర అనేక విషయాలను డిపిఆర్ లో పొందుపరచనున్నారు. పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ప్రత్యేకతలను ఈ పంపుడు స్టోరేజీ ప్లాంట్ ఒక రకంగా చెప్పాలంటే జల విద్యుత్తు ప్రాజెక్టు తరహాలో పనిచేస్తుంది. జల విద్యుత్తు కేంద్రాలలోనీటి ప్రవాహ ఉధృతికి టర్బైన్లు తిరగటం వల్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అయితే అక్కడ సహజ సిద్ధమైన జలపాతాల నీటిని ఇందుకోసం వినియోగిస్తారు. కాగా పంపుడు స్టోరేజీ ప్లాంట్లు ఎత్తయిన ప్రదేశానికి తోడిన నీటిని కిందికి వదలడం ద్వారా టర్బైన్లను తిప్పి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ప్రస్తుతం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో సుమారు 157 మీటర్ల లోతున భారీ నీటి సంపు ఏర్పడి ఏడాది పొడుగునా భారీ పరిమాణంలో నీరు నిలవ ఉంటుంది. ఈ నీటిని ఉపరితలంపై నిర్మించనున్న దాదాపు ఇదే పరిమాణం గల మరో భారీ నీటి రిజర్వాయర్ లోనికి పగటిపూట సోలార్ విద్యుత్ ద్వారా పంపింగ్ జరుపుతారు. ఈ విధంగా పగటిపూట నింపిన నీటిని భారీ పైపుల గుండా రాత్రివేళ కిందికి పంపిస్తూ ఆ జల శక్తితో, మధ్యలో ఏర్పాటు చేసిన టర్బైన్లను తిప్పడం వలన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి పంపిణీ చేసి, అలా అక్కడ నిలవ చేసిన నీటిని కిందికి పంపి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు కనుక దీనినీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు అని పిలుస్తున్నారు. మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని లో గల భారీ నీటి సంపు, ఉపరితలంలో రిజర్వాయర్ నిర్మించడానికి ఖాళీ ప్రదేశ లభ్యతలు ఇక్కడ ఉండటం వల్ల సింగరేణి మొత్తంలో ఈ ప్రాజెక్టును ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఉపరితలంపై నీటి నిల్వ కోసం సుమారు 2,350 మీటర్ల పొడవు తో 23 మీటర్ల లోతు గల రిజర్వాయర్ డ్యాము ను నిర్మించనున్నారు. ఈ రిజర్వాయర్ లో 9.64 మిలియన్ క్యూబిక్ మీటర్ల పరిమాణం గల నీటిని నిలువ చేసి దీనిలో నుండి పంపింగ్ కోసం 8 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని వినియోగిస్తారు. ప్రాజెక్టు వ్యయం సుమారు 3 వేల కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా. అయినప్పటికీ 40 ఏళ్ల పాటు 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ పంప్డ్ స్టోరేజీ ప్లాంటు సింగరేణికి గట్టి ఆర్థిక పరిపుష్టిని కలిగిస్తుంది. వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థ డిపిఆర్ సిద్ధం చేయగానే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచే అవకాశం ఉంది.

## వేతనాలు రాక బోర్ మెకానిక్‌ల అవస్థలు



**కారేపల్లి, మహా :** వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారణ లో ముఖ్య భూమిక పోషించే బోర్ మెకానికులకు వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. సింగరేణి మండలంలో బోర్ మెకానిక్ గా పనిచేస్తున్న వాంకుడోత్ మోహన్ కు ప్రభుత్వం నుండి గత రెండేళ్లగా వేతనాలు రాకపోవటంతో అనేక ఇబ్బందులు పడుతున్నానని వాపోతున్నాడు. శనివారం విలేకరులతో తన గోడును వివరించాడు. గత 20 ఏళ్లగా మండలంలోని 41 గ్రామపంచాయతీలలో చేతిపంపుల కు మరమ్మతులు చేస్తూ ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూసినట్లు మోహన్ తెలిపారు. తనకు రావాల్సిన వేతనాలను చెల్లించేల చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల అధికారులను పలుమార్లు వేడుకున్న ఉపయోగం లేకుండా పోయిందని సందర్భంగా మోహన్ విలేకరుల ఎదుట వాపోయాడు. వేతనాలు రాకున్నా ఎక్కడ చేతిపంపులకు మరమ్మతులు అవసరం ఉంటే అక్కడికి వెళ్లి పనులు పూర్తి చేసి రావడం తనవంతుగా పనిచేసినట్లు మోహన్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తనకు రావాల్సిన వేతనాలను అందంలా చూడాలనిమోహన్ కోరాడు.

# సింగరేణి ప్రధాన కార్యాలయంలో యోగా దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 21 (మహా):** భారత ప్రభుత్వం మరియు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు 11వ అంతరా ్జతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో అధికారులు మరియు ఉద్యోగులు అందరితో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ , సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ డైరక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, విశిష్ట అతిధులుగా జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ ఏ.హరి ప్రసాద్ గార్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డి.సత్యనారాయణ రావు గారు మాట్లాడుతూ... మన భారతదేశంలో పుట్టినటువంటి యోగా అంతర్జాతీయంగా గుర్తించబడి మానవాళికి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగ పడుతుంది అని, యోగాని అన్ని దేశాలకు విస్తరించాలనే ఉద్దేశం తో ప్రతీ సంవత్సరం జూన్, 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా "యోగా– ఒక ధరిత్రి కోసం, ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం "అనే నినాదం తో నిర్వహించు కుంటున్నామని దీని ద్వారా ప్రతీ వ్యక్తి యొక్క ఆరోగ్యం, దాని వల్ల కుటుంబం, కుటుంబం వల్ల సమాజం అందరూ శారీరకముగా మరియు మానసికముగా బాగుంటారని అన్నారు. గత 11 సంవత్సరాలుగా సింగరేణి సంస్థ యోగాకు పూర్తి సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తోందని, దీని కొరకు ప్రత్యేకముగా బడ్జెట్ ను కూడా కేటాయించి యోగాను నిరంతరాయంగా ఆచరించడం కోసం యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని, కార్మికులు కూడా యోగాను ఆచరిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని వారు పిలుపునిచ్చారు. ఈ యోగా ఆచరణతో వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పని సామర్థ్యం మెరుగవుతుందని, తద్వారా ఉద్యోగుల కుటుంబాలకు, కంపెనీకి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా అందరూ కలిసి యోగా ప్రతిజ్ఞ స్వీకరించి సామూహిక యోగాసనాలు వేశారు. ఇంకా ఈ కార్యక్రమం లో జిఎం(స్టోర్స్) పి.ఎలిశా, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారా యణ మరియు కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, యోగా మాస్టర్లు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి



**ఖమ్మం సిటీ, మహా:** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి మారుపేరు, సామాజిక న్యాయానికి నిలువెత్తు సాక్ష్యం, విద్యారంగంలో మార్గదర్శి అయిన ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన ఎంతో కృషి చేశారని వారి సేవలను ఈ సందర్భంగా నామ స్మరించుకున్నారు. ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించి, నాడు కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తూ, అచంచల సంకల్పంతో ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము అని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతాలతో ప్రాణం పోసిన జయశంకర్ ఉద్యమ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆచార్యుడిగా, ఆలోచనాత్మక నేతగా, సంఘ సేవాకుడిగా ప్రజల మనసులో నిలిచిపోయారని అని ఆయన కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలని బహుజన వర్గాల అభ్యుదయానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి ఆయన స్ఫూర్తి అంటూ నామ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో శాంతియుతంగా, ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా ఆయన పోరాటం చేశారని గుర్తుచేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



నేలకొండపల్లి, జూన్ 21 మహా: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలి భూక్య సీతా సూచించారు. మండలం లోని మంగాపురం తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు చేసి వెళ్లితే... ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొన్నారు. రైతుబంధు సకాలంలో వేసి రైతు కళ్ళలో ఆనందం చూస్తున్నామని అన్నారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. అర్హత ఉన్న ప్రతీ పేదోడికి ఇంటి ని మంజూరు చేస్తారని అన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు.ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, రాధాకృష్ణ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు. సీతయ్య నాయక్, రాధాకృష్ణమూర్తి, దిరావత్ బాలాజీ, చిన్న నాయక్, తేజావత్ కోటేశ్వరావు, రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగా అనేది ఆరోగ్య మార్గం



**ఖమ్మం, మహా:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కాలేజ్ బొమ్మ క్యాంపస్ ప్రాంగణం ఆధ్యాత్మిక శాంతి, ఆరోగ్య సందేశాలతో నిండిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యోగా వేడుకల్లో భాగంగా, ఖమ్మా జిల్లా నేతలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యోగా సాధకులు పెద్ద ఎత్తున పాల్గొని యోగా అనుభూతిని పంచుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం యోగా ప్రాముఖ్యతను ప్రజల్లో ప్రతిధ్వనించేలా సాగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ ం "యోగం మన భారతీయ సంస్కృతికి అంతర్భాగం, ఇది ఆరోగ్యానికి మూలస్తంభం మాత్రమే కాదు... జీవితం పట్ల మన దృక్పథాన్ని మార్చే సాధనం. మన దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టే స్థాయికి యోగా ఎదగడం ప్రతి భారతీయుడిగా మాకు గర్వకారణం. నేటి ఉదయం ఖమ్మం వేదికగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం యోగా పట్ల ప్రజల్లో పెరిగిన అవగాహనకు నిదర్శనం. అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు దేవకి వాసుదేవారావు , యువ నాయకుడు ఉదయ్ ప్రతాప్ , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక , ప్రైవేట్ లెక్చరర్లు, టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోయాల వెంకట్ పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 21 (మహా):**



యోగ ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం కావాలని ఆయన అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో స్థానిక యోగ గురువు పిల్లి రాజేశ్వరరావు న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగుల చేత యోగాసనాలను చేయించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ సందర్భంగ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఒత్తిడిని అధిగమించాలంటే యోగ తప్పనిసరి అని అన్నారు. ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాలంటే మన జీవన శైలి పద్ధతులను మార్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మానసిక దృఢంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవి కుమార్, స్పెషల్ సెకండ్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పీ పీ.పి.పి.వి.డి.లక్ష్మి, ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపికృష్ణ, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, యోగ గురువు పిల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# పోషన్ ట్రాకర్‌లో లబ్ధిదారుల హాజరు నమోదు చేయాలి -సీడీపీవో



**కారేపల్లి, మహా:** అంగన్వాడి కేంద్రాలను ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాల్గు గంటల వరకు తెరచి ఉంచటం తో పాటు లబ్ధిదారుల హాజరును పోషన్ ట్రాకర్ లో నమోదు చేయాలని ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణి ఆదేశించారు. శనివారం సింగరేణి మండలం అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు వాళ్ళ యొక్క ప్రీస్కూల్ ని అభివృద్ధి చేసుకోవడానికి వాళ్ళపని తీరును మెరుగుపరచడానికి కావలసిన సామర్థ్యం కోసం పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలందరూ కూడా మన అంగన్వాడీ కేంద్రంలో భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు ఆశ అంగన్వాడి టీచర్ కలిసి ఐరన్ టాబ్లెట్స్ మింగించాలని సూచించారు. తీవ్రమైన పోషకాహార లోపం బరువు తక్కువ ఉన్న అంగన్వాడి కేంద్రాలు టీచర్లు పిల్లల బరువు ఎత్తు లను చూసి అప్డేట్ చేయాలని కోరారు. పోషన్ ట్రాకర్, ఎన్.హెచ్.టీ.ఎస్ లలో లబ్ధిదారుల సరిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పోడు వ్యవసాయం ఆదివాసీల హక్కు




**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 21 (మహా):** అడవులనే నమ్ముకొని పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వలస ఆదివాసీల భూములను లాక్కొని వారికి ఉపాధి లేకుండా చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అటవీశాఖ అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతి అటవీ ప్రాంతంలోని జగ్గారం, పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెం ఆదివాసీ గూడేలను శనివారం అయన సందర్శించిన అనంతరం జగ్గారం గ్రామంలో అటవీశాఖ, ఆదివాసీ కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా సాబీర్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం బ్రతుకుదెరువుకోసం ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చిన ఆదివాసీ కుటుంబాలు పెనగడప శివారులో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయంపై జీవిస్తున్నారని, వీరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములపై హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, జిల్లా అధికార యంత్రంగంపై ఉందన్నారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, కట్టా ఉదయ్, తాజుద్దీన్, కుంచం శ్రీనివాసరావు, మూతి శ్రీనివాస్, దస్తగిరి, ఖాసీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా... ఆరోగ్యానికి దివ్య ఔషధం



**ఖమ్మం, మహా:** మానసిక ప్రశాంతత, శారీరక ఉల్లాసం, మరియు సంపూర్ణ ఆరోగ్యానికి యోగా దివ్య ఔషధం వంటిదని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఉదయం 6:30 గంటల నుంచే స్థానికులు పెద్ద ఎత్తున హాజరై యోగా ఆసనాలతో శారీరక చైతన్యం పొందారు. ఎంపీ రఘురాం రెడ్డి స్వయంగా యోగాసనాలు చేసి, అందరినీ ఉత్సాహపరిచారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ మాట్లాడుతూ %–% "యోగాసనాలు అనేవి మన శరీరానికి మార్గదర్శక శక్తిని కలిగించడమే కాకుండా, మనసుకు మౌనాన్ని అందించే సాధన. ఇది క్రమశిక్షణతో కూడిన జీవనశైలి. భారతదేశం పుట్టిన ఈ సంప్రదాయం, ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా విశేషంగా ఆదరణ పొందుతోంది" అన్నారు. విశేషంగా, మహిళలు యోగాకు ప్రత్యేకమైన ప్రాధాన్యతనిస్తూ తరగతులు నిర్వహించడాన్ని ఎంపీ అభినందించారు. ఇంటి పనులతోనే పరిమితమైపోకుండా మహిళలు తమ ఆరోగ్యం పట్ల చూపిస్తున్న చైతన్యం ప్రస్తావిస్తూ, "ఇది సమాజానికే శుభసూచకమ"ని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా క్లాసుల నిర్వాహకురాలు శ్రీలత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మహిళా నేత చల్లా ప్రతిభారెడ్డి, కార్పొరేటర్లు, టీపీసీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**బయ్యారం , మహా:** పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి... సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో రూ. 3. కోట్ల ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3500, ఇల్లందు నియోజకవర్గం గిరిజన ప్రాంతం అవ్వడంతో మరో వెయ్యి ఇండ్లు అధికంగా ఇచ్చినట్లు తెలిపారు. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం, రైతు రుణమాఫీ , రైతు బీమా, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేట లో రూ. మూడు కోట్ల 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు.





# రేషన్ కార్డు కోసం లంచం!

## తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### రూ.2,500 తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ వైనం



**బూర్గంపాడు, మహా:** తహసీల్దార్ కార్యాలయంలో లంచాల కోసం సాగుతున్న దందాపై విజృంభించిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శనివారం బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న నవ క్రాంతి అనే వ్యక్తి రూ.2,500 లంచం తీసుకుంటుండగా అధికారుల చేతికి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు. వివరాల్లోకి వెళితే, ఒక పౌరుడు రేషన్ కార్డు సేవల కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో అధికారిక ప్రక్రియను వేగవంతం చేయాలంటే లంచం చెల్లించాలని ఉద్యోగి నవ క్రాంతి డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీకి ఫిర్యాదు చేయగా, వారు ముందస్తుగా పన్నాగం వేసి దాడికి దిగారు. సిద్ధంగా ఉన్న అధికారులు లంచం తీసుకునే సమయంలో నవ క్రాంతిని పట్టుకుని, అతని వద్ద నుంచి రూ.2,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయంలో సోదాలు కొనసాగుతున్నాయి. కీలకమైన పత్రాలు, డిజిటల్ డేటా, రిజిస్టర్లను అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ లంచం వ్యవహారంలో మరెవైనా బాధ్యులుగా ఉన్నారా? ఎవరి మద్దతుతో ఈ దురాచారానికి పాల్పడ్డాడన్న కోణంలో విచారణ చేపట్టినట్లు సమాచారం. నవ క్రాంతిని అదుపులోకి తీసుకున్న అధికారులు మరింత విచారణ నిమిత్తం ఖమ్మం ఏసీబీ కార్యాలయానికి తరలించినట్లు తెలుస్తోంది. ఇటువంటి చర్యలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత పెరుగుతుందని, ప్రజా సమస్యలు వేగంగా పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ సేవల కోసం పౌరులు తహసీల్దార్ కార్యాలయాలు ఆశ్రయించాల్సిన పరిస్థితుల్లో ఉద్యోగుల చలనం లంచాలదే కావడం బాధాకరమని పలువురు విమర్శిస్తున్నారు.

# ఘోర రోడ్డుప్రమాదం



**కారేపల్లి, (మహా):** ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిధిలో శనివారం సాయంత్రం చోటుచేసుకున్న ఘోర రోడ్డుప్రమాదం రెండు కుటుంబాలను విషాదంలో ముంచింది. ఇల్లెందు%-%ఖమ్మం ప్రధాన రహదారిపై కొత్త లింగాల ముచ్చర్ల ప్రాంతంలో ఆర్టీసీ బస్సు, ఆటో ఎదురెదురుగా ఢీకొనడం వల్ల ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ఆటోలో ప్రయాణిస్తున్న గాదిపాడు గ్రామానికి చెందిన 68 ఏళ్ల షేక్ సోందుబి ఘటన స్థలంలోనే మృతిచెందింది. అదే ఆటోలో ఉన్న గాదిపాడు అంగన్‌వాడీ టీచర్ షేక్ మహబూబి తీవ్రంగా గాయపడి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఈ ఇద్దరి మరణాలు గాదిపాడు గ్రామాన్ని శోకసంద్రంగా ముంచాయి. ఇక ఆటో డ్రైవర్ సలీం, ప్రయాణికులు కమల, షేక్ అలీమాలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్ ద్వారా వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే కామేపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడమే ప్రధాన కారణమని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# సైబర్ నేరస్తుడును అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం క్రైమ్, మహా:** ఆన్లైన్ లో ట్రేడింగ్ , ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు నాగర్ కర్నూల్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ , ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ ,ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన నేరస్తుడు అయిన నేనవత్ అఖిల్, 23 సం. ని గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఇదే కేసులో గతంలోను నలుగురు నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ ఫణిందర్ గారిని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ , సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి అభినందించారు.

# తెలంగాణ మానసిక వైద్యుల అధ్యక్షుడిగా కంభంపాటి బాధ్యతల స్వీకరణ




**ఖమ్మం, మహా:** తెలంగాణ మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవిని ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ మానసిక వైద్యులు డా. కంభంపాటి నారాయణరావు శనివారం నాడు అధికారికంగా స్వీకరించారు. ఈ సంద ర్భంగా మమత మెడికల్ కాలేజీలో రాష్ట్రస్థాయి మానసిక వైద్యుల సదస్సు ఘనంగా ప్రారంభమైంది. మానసిక వైద్య రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన డా. నారాయణరావును ఈ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, ఖమ్మం నగర వైద్య వర్గానికి గర్వకారణంగా మారింది. ఈ సదస్సు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మమత విద్యాసంస్థల చైర్మన్ పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మానసిక వైద్య రంగం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యంత కీలకమైందని, నేటి వేగవంతమైన జీవనశైలిలో మానసిక సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం సమాజంపై ఉన్న బాధ్యత అని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో పనిచేస్తున్న మానసిక వైద్యుల త్యాగాలను ఆయన కొనియాడారు.

# కాంగ్రెస్ పదినెలల్లో చేసి చూపింది



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లల్లో చేయనివి ఇందిరమ్మ ప్రభుత్వం పదినెలల్లో చేసి చూపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఎ పీఓ రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లతో కలిసి గుండాల మండలం జగ్గతండాలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మామకన్నులో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. విప్పలగుంపులో పీఆర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలో కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... పేద ప్రజల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడి సొంతింటి కల సాకారం చేసేందుకు మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు.

# తెలంగాణ కేబినెట్‌లోకి యాదవులకు అవకాశం ఇవ్వాలి



**కూసుమంచి, జూన్ 21, మహా:** బీసీలలో అధిక జనాభా ఉన్న యాదవులకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవిని కేటాయించాలని డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యాదవులకి రెండు లక్షల నగదు బదిలీ చేసి ఆర్థిక చేయూతనిస్తామని మేనిఫెస్టోలో రాసిన హామీని అమలు చేయాలని కోరారు. కూసుమంచి మండల తెలంగాణ యాదవ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం దాసరి వెంకన్న ఇంటి వద్ద జరిగింది. ఈసమావేశానికి హాజరైన నాగభూషణం మాట్లాడారు. యాదవులకు రెండు లక్షల నగదు బదిలీ, 42% స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అమలుపై హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలుకు జీవో తీసుకొచ్చి అమలుచేయాలని, యాదవులకు నామినేటెడ్ పోస్టులు కేటాయించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా ఉందని వెంటనే గొర్రెల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ పోస్టును భర్తీ చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నా కు తెలంగాణ యాదవ మహాసభ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యాదవులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, మండల అధ్యక్షులు భారీ రమేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులు దాసరి వెంకన్న యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ సురేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు ఆడపు సతీష్ యాదవ్, యూత్ ఉపాధ్యక్షులు ఆడపు వెంకటేష్ యాదవ్, జిల్లా నాయకులు శీలం రవి యాదవ్, శీలం రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం తహసీల్దార్ రాజారావుకు బదిలీ

**భద్రాచలం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాలతో తహసీల్దార్ బదిలీలు చోటుచేసుకున్నాయి. అశ్వాపురం తహసీల్దార్ కే. రాజారావును బదిలీ చేశారు. ఆయన తదుపరి పోస్టింగ్ కోసం కలెక్టర్‌ను కలవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా ఉన్న స్క్. రషీద్‌ను తాత్కాలిక తహసీల్దార్‌గా నియమించారు. రషీద్ ఇప్పటివరకు కలెక్టరేట్‌లో గా పనిచేస్తున్నారు. ఆయన స్థానంలో బాధ్యతలను కలెక్టరేట్ సూపరింటెండెంట్ బి. స్వర్ణ చేపట్టనున్నారు. అధికారులంతా తక్షణమే కొత్త పోస్టింగ్‌లకు హాజరై, విధులను చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# గంజాయి పట్టివేత

**తిరుమలాయపాలెం, మహా:** మండల పరిధిలోని కొక్కిరేణి స్టేజి వద్ద స్థానిక పోలీసులు 1 కేజీ 40 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనపరచుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం వాహన తనిఖీల్లో భాగంగా మండలంలోని కొక్కరేని స్టేజి వద్ద ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా ద్విచక్ర వాహనంపై వస్తున్న లూనావత్ ప్రవీణ్ అనే వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా అతని వద్ద ఎండు గంజాయి పట్టుబడిందని, ఒరిస్సా రాష్ట్రం నుంచి తెలంగాణలోని మరిపెడ గ్రామానికి ద్విచక్ర వాహనంపై ఎండు గాంజాయి తరలిస్తున్నట్లు,గంజాయితో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, వాహనాన్ని సీజ్ చేసి నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరిచామని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో కానిస్టేబుల్స్ ప్రసాద్, నాగేశ్వరరావు, మల్లేష్ పాల్గొన్నారు.



# ఖరీఫ్‌కు ప్రాణం పోసిన వాన

## జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం

## సగటున మూడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదు



**ఖమ్మం, మహా:** శనివారం రాత్రి ఖమ్మం జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షం వలన ఎండలతో అలమటిస్తున్న ప్రజలకు, ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు ఎంతో ఊరట లభించింది. గత కొన్ని వారాలుగా వర్షాభావంతో సాగు కార్యకలాపాలు ఆలస్యం కావడంతో ఆందోళనలో ఉన్న రైతులు ఈ వర్షంతో ఊపిరి పీల్చుకున్నారు. మేఘాలు మోయించిన ఆనందాన్ని మట్టిలోనూ, మనసుల్లోనూ పొంగిపొర్లేలా చేసింది. ఈ వర్షం ప్రభావంతో ఖమ్మం జిల్లాలోని అన్నీ మండలాల్లో మూడు నుంచి ఐదు సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. ఉమ్మడి జిల్లాలోని యెలెందు, మణుగూరు, వైరా, సత్తుపల్లి, కల్లూరు, బనిగాంపాడు, మధిర, అశ్వారావుపేట, బూర్గంపాడు, పాల్వంచ, కూసుమంచి, తిరుమలాయపాలెం, ఎన్కూరు తదితర మండలాల్లో భారీ వర్షం కురవడం పంట భూములకు తేమను అందించింది. జిల్లా వ్యాప్తంగా సంఘటన మూడు నుంచి ఐదు సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది. మట్టి తడిసి ఖరీఫ్ పంటలకు అనువైన వాతావరణం ఏర్పడినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 50 వేల ఎకరాల్లో రైతులు పత్తి గింజలు వేశారు. గత వారం రోజులుగా మట్టి పొడి పొడి అయిపోవడంతో మొలకల పెరుగుదలలో ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో శనివారం రాత్రి కురిసిన వర్షం మట్టి తడిసి, గింజల మొలకెత్తుదలకు అనుకూలతను కల్పించింది. దీంతో పత్తి సాగు వేగం పుంజుకోనుంది. ఖరీఫ్ సాగు ప్రారంభంలోనే ఈ వర్షం రావడం పత్తితోపాటు ఇతర పంటలుగా ఉన్న మొక్కజొన్న, గోధుమ, వరి సాగుకు శుభప్రదంగా మారింది. పత్తి రైతులకు ఇది మేలైన సంకేతంగా వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గతంలో సాగు చేయడంలో ఆలస్యం వల్ల దిగుబడి పై ప్రభావం పడే పరిస్థితి ఉండేది. అయితే ఈ వర్షం వలన పత్తి మొలకలు సమయానికి ఎదిగే అవకాశముంది. గింజలు మట్టిలో సమంగా నాటడమూ, తడిగా ఉండటంతో మొలకల శాతం పెరిగే అవకాశం ఉన్నదన్నారు.

అలాగే ఈ వర్షం వలన పొలాల వద్ద తాత్కాలికంగా నీటి నిల్వలు ఏర్పడే అవకాశం ఉందని, రైతులు దీనిని ఎరువుల కలపడం, కలుపు నివారణ వంటి కార్యక్రమాలకు అనుకూలంగా మలచుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. పత్తి పంట తొలిదశలో తేమకు అత్యంత అవసరం ఉండటం వలన ఈ వర్షం ఒక వరంలా మారింది. జిల్లా వ్యాప్తంగా రైతులు ఈ వర్షానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు. "ఇంతకాలం వేచి చూశాం. విత్తనాలు వేసినా మొలకలు రావడం లేదు. ఇప్పుడైనా భగవంతుడు జాలి చూపాడు" అని అంటున్నారు పత్తి రైతులు. ఖరీఫ్ సాగు కాలం ముంచుకొస్తున్న తరుణంలో వచ్చిన ఈ వర్షాలు రైతులలో నూతన నమ్మకాన్ని నూరుస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో వర్షపాతం గత కొన్ని రోజుల్లో స్థిరంగా లేకపోయినా, శనివారం రాత్రి కురిసిన వాన ఖరీఫ్ వ్యవసాయానికి దిక్సూచి అయ్యిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. మొత్తానికి ఈ వర్షం వలన పత్తి పంటను మొదలుపెట్టిన రైతులకు మొదటి విజయం లభించినట్లయింది. రైతులు మరింత ఉత్సాహంగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. ఈ వర్షాలు వలన భూమికి తేమ లభించింది. రైతుకు ధైర్యం వచ్చింది. ఖరీఫ్‌కు తొలి తడిగా ఈ వర్షం జయప్రదంగా నిలిచింది. ఇది కేవలం వర్షం కురిసిన వార్తే కాదు, పంటల సాగుకు మొదలైన కొత్త శకం అని చెప్పవచ్చు.

# భూభారతికి భారీగా స్పందన

**ఖమ్మం, మహా:** రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల ఆధ్వర్యంలో జిల్లావారీగా నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రజా భాగస్వామ్యంతో విజయవంతమయ్యాయి. ఈ సదస్సులు భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా మారాయి. ప్రజల్లో ఉన్న భూ సమస్యల భయం, ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం ఒక్కసారిగా వెలిబుచ్చిన సందర్భంగా ఈ సదస్సులు నిలిచాయి. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో లక్షలాది ప్రజలు వినతులతో ముందుకొచ్చారు. ఇది రెవెన్యూ యంత్రాంగానికి ఒక సంకేతం మాత్రమే కాదు, ప్రజల భూముల పట్ల ఉన్న బాధ, అన్యాయం పట్ల పోరాట చైతన్యం కూడా అని చెప్పవచ్చు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగిశాయి. ప్రజలకు తక్షణమే భూ సమస్యల పరిష్కారం అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌కు అనూహ్యమైన స్పందన లభించింది. గ్రామస్థాయిలో, మండల కేంద్రాల్లో నిర్వహించిన ఈ సమావేశాలకు రైతులు, భూదారులు, వారసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ భూములకు సంబంధించిన అస్పష్టత, పట్టాదారుల పేర్ల దిద్దుబాటు, వారసత్వ నమోదు, సర్వేలో పొరపాట్లు, ముట్టడి కేసులు, రైతు భరోసా డేటాలో పొరపాట్లు వంటి అనేక అంశాలను తక్షణ పరిష్కారానికి సంబంధించి వారు వినతులు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 67 వేల దరఖాస్తులు నమోదయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ 61 వేల దరఖాస్తులు స్వీకరించడం రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశమైంది. ఇది జిల్లాలో భూ సమస్యల తీవ్రతను, రెవెన్యూ శాఖపై ప్రజలు ఉంచిన ఆశను చాటుతోంది.